మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 2 జనవరి 2024 పేజీలు 8

# కొత్త సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి చెందాలి

## - నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# శాంతివనం, సన్నిధి ఆశ్రమాల అభివృద్ధికి సహకారం అందిస్తా

## - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏనుగొండలో నిర్వహిస్తున్న ,శాంతి వనం,సన్నిధి ఆశ్రమాల అభివృద్ధికి సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం అయిన ఏనుగొండలోని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్నిధి, శాంతివనం అనాధ ఆశ్రమాలను సందర్శించి చిన్నారులతో కేక్ కట్ చేయించడమే కాకుండా, వారికి పండ్లు, స్వీట్స్, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి అనాధశ్రమ అభివృద్ధికి కృషి చేస్తుండడం అభినందనీయమని అన్నారు. రెడ్‌క్రాస్ అనాధాశ్రమంలో తల్లితండ్రులు లేని చిన్నారులతో పాటు, ఎంతోమంది కంటి చూపు లేని వారు, చెవిటి,

మిగతా 2లో

# 2లక్షల 75వేల వరిధాన్యబస్తాల పక్కదారి

- ధాన్యం విలువ రూ.22కోట్ల 54లక్షలు
- మూడు మిల్లులపై కేసు నమోదు

**పానగల్ (మేజర్‌న్యూస్):** రైతులు పండించిన వారి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం గా మార్చి తిరిగి ప్రభుత్వానికి పెట్టేందుకు రైసు మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ వరి ధాన్యం పానగల్ మండలంలోని మూడు రైస్ మిల్లులలో ధాన్యం పక్కదారి పట్టినట్లు ఎస్ఐ వేణు తెలిపారు. సోమవారం పానగల్ ఎస్ఐ వేణు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మహ్మదాపూర్ గ్రామా నికి చెందిన పరమేశ్వర రైస్ మిల్లు, మీనాక్షి ఫుడ్ ప్రోడక్ట్, ఇషాన్ అగ్రోటెక్ రైస్ మిల్లులలో సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రభుత్వం కేటాయించిన సీఎంఆర్ ధాన్యాన్ని పరిశీలించగా కేటాయించిన ధాన్యం కంటే తక్కువగా బస్తాలు ఉండటంతో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారని, ప్రభుత్వం కేటాయించిన బస్తాలలో 2లక్షల 75వేల 102 బస్తాల సీఎంఆర్ వరి ధాన్యం పక్కదారి పట్టినట్లు గుర్తించి మిల్లు యజమానులు మహ్మదాపూర్ గ్రామానికి చెందిన పుచ్చల పరమేశ్వర్ రెడ్డి, పుచ్చల మధుసూదన్ రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పక్కదారి పట్టిన ధాన్యం విలువ రూ. 22 కోట్ల 54 లక్షల 69 వేల644 ఉంటుందని ఎస్ఐతెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుపానగల్ఎస్సైవేణు తెలిపారు.



# నూతన సంవత్సర సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ



**దేవరకద్ర** 2024 నూతన సంవత్సర ములో అడుగు పెడుతున్న సందర్భంగ. దేవరకద్ర మండల కేంద్రముతో పాటు మండల పరిధిలోని చిన్నరజమూర్ అంజనేయస్వామి ఆలయంలో. మన్యంకొండ

మిగతా 2లో



# అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** అక్రమంగా తరలిస్తున్న ఆవులను సోమవారం మండల కేంద్రంలో గ్రామస్తులు పట్టుకున్నారు విషయాన్ని పోలీసులకు తెలుపగా పోలీసులు ఆవులను పోలీస్ స్టేషన్ కు తరలించారు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ నుండి మద్దూర్ కు 85 ఆవులను కొనుగోలు చేసి తరలిస్తుండగా మండల కేంద్రంలో గ్రామస్తులకు అనుమానం వచ్చి దగ్గరకు వెళ్లి అడగగా సమాధానం సరిగ్గా లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు వారు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు పట్టుకున్నా ఆవులను గోశాలకు తరలించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
2 జనవరి 2024

## భక్తుల రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్మిపల్లి. వీరప్పయ్య స్వామి శివాలయం ఆలయాలో, పమపురం శివాలయంలో కొత్తసంవత్సరం సందర్భంగా మహిళలు చిన్నారులు పిల్లాపాపలతో కుటుంబ సభ్యులతో అందరూ కలిసి వివిధ ఆలయాలను దర్శించుకుని తమ ముక్కులు. చెల్లించుకుంటున్నారు. మొత్తం మీద నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ఆలయాలు జనసంద్రంతో నిండిపోయి కిటకిటలాడుతూ కనిపిస్తూ ఉన్నది మన్యంకొండ దర్శనానికి పెద్ద ఏతున్న భక్తులు వెళ్లడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి ఆలయం వద్ద రద్దీగా మారింది. ఈ సంవత్సరం అందరూ సుఖ సంతోషంగా ఉండాలంటూ అనుకున్న కోరికలు అయ్యే విధంగా పిల్లా పాపులను సల్లంగా చూడండంటూ వారి వారి నమ్ముకున్న దేవుళ్లను భక్తులు కొలుచుకున్నరు. అదేవిధంగా నూతన సంవత్సర వేడుకల్లో అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత యువకులు చిన్నారులు కుటుంబ సభ్యులు తమ ఇళ్ల దగ్గర వివిధ కాలనీలో కేకులు కట్ చేసుకుని నూతన సంవత్సర వేడుకలకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## శాంతివనం, సన్నిధి ఆశ్రమాల అభివృద్ధికి సహకారం అందిస్తా

(మొదటి పేజీ తరువాయి)

మూగ వారు విద్యనభ్యసిస్తుండడం అభినందనీయమని తెలిపారు. వారి అవసరాలను గుర్తించి వారికి సేవ చేస్తున్న దాతలు, అనాధాశ్రమ నిర్వాహకులు, టీచర్లు అభినందనీయులని తెలిపారు. వారి కుటుంబాలకు సైతం దూరంగా ఉంటూ సేవలందించడం గొప్ప విషయం అని అన్నారు .జిల్లా యంత్రాంగం తరఫున అనాధాశ్రమం అభివృద్ధికి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. మనిషి పుట్టుక మన చేతుల్లో లేదని, పేదరికం ప్రతిభకు అడ్డు రాదని, వారి వికలత్వాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకొని పట్టుదలతో చదివి అనుకున్న రంగంలో సాధించి ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తాము ఎవరికి తక్కువ కాదన్న రీతిలో పనిచేసే వారు ఏమిటో నిరూపించుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సతీమణి కునందిని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ లయన్ నటరాజ్, వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్,ట్రెజరర్ జగపతిరావు, జూనియర్ రెడ్ క్రాస్ సభ్యులు అశ్విని చంద్రశేఖర్, రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు భీమిరెడ్డి ,రమణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగ కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ సోమవారం నాడు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారికి నూతన సంవత్సర. శు భా కా ం క్ష లు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వారు అన్నారు మరియు అదేవిధంగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ వారిని కూడా మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని వరు అన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వాడియా ల గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డల విజయ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి మృతదేహాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం మృతురాలి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పరశురాములు అబ్దుల్ సమద్ మంగలి రమేష్ బసవరాజు జనార్దన్ చారి రజాక్ రమేష్ శేఖర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర దేవస్థానంలో పోటెత్తిన భక్తులు

### - నూతన సంవత్సరం సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు - కార్యనిర్వహణ అధికారి ఆర్. శ్రీనివాసులు





**అచ్చంపేట అర్బన్ :** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉమామహేశ్వర దేవస్థానం శ్రీశైల ఉత్తర ద్వారం నందు నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో దేవస్థానం నందు ప్రత్యేక పూజలు చేసి స్వామి వార్లను దర్శించుకున్నారు అందులో భాగంగా నూతన సంవత్సరం సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడం జరిగిందని కార్యనిర్వహణ అధికారి ఆర్ శ్రీనివాసరావు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తుల తాకిడితో శివనామ స్మరణతో మార్మోగిన నల్లమల ప్రాంతం ఈ సంవత్సరం అంతా మంచే జరగాలని ఎవరికి ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు ఎదురుకావోదని శివునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు భక్తుల తాకిడికి అనుగుణంగా ప్రధాన అర్చకుడు వీరయ్య శాస్త్రి ఆధ్వర్యంలో పూజారులు అర్చన అభిషేకాలు నిర్వహించారు అదే విధంగా దేవస్థానం ప్రాంగణంలో గతంలో పత్రి కేవలం పది రూపాయలు మాత్రమే అమ్మేవారు కానీ సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టం వచ్చినట్లుగా భక్తులను ఇబ్బందులకు గురిచేస్తూ దాదాపు ఇరవై రూపాయలు వరకు పెంచడం జరిగింది దేవస్థానం దగ్గరికి అచ్చంపేట ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది అదే విధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు కొండపైకి కేవలం ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తూ ప్రైవేట్ వాహనాలను కొండ కింది భాగంలో పార్కింగ్ దగ్గరికే అనుమతి ఇచ్చారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మాల ధారణ అభయం ఇస్తుంది - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** అయ్యప్ప స్వామి మాల ధారణ అభయం ఇస్తుంది అని అన్నారు స్థానిక ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు, పరిమళ గిరి శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయం ఆవరణలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పూజలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మనిషి బహు బంధాల చేత బంధించబడి, అశాంతితో జీవిస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో మనిషికి అవసరమైనది ప్రధానంగా భక్తి మార్గమనే విషయం అందరూ గ్రహించాలి అని ఆయన చెప్పారు. ఎంతో పవిత్రమైనది ఈ అయ్యప్ప స్వామి దీక్ష అని, ఎంతో నిబద్ధతతో కూడిన దీక్ష అయ్యప్ప స్వామి దీక్ష అని మనలను క్రమశిక్షణ వైపు నడిపిస్తుంది అని ఆయన అన్నారు. అయ్యప్ప స్వామి నామ స్మరణ చేత మనసు ఏకాగ్రతను, మానసిక ఒత్తిడి ని జయించి ప్రశాంతతను చేకూరుస్తుంది అని ఆయన తెలిపారు. కొత్త సంవత్సరం మహబూబ్‌నగర్ నియోజకవర్గం ప్రజలు ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు, గురుస్వాములు పాల్గొన్నారు.

## వనపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా 2024 నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వనపర్తి జిల్లా ప్రజలకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నుంచి బి కృష్ణ, కౌన్సిలర్ పరశు రాం కాంగ్రెస్ పార్టీలోకి చేరిన తర్వాత మొదటిసారిగా పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా వారికి నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వనపర్తి పట్టణ అధ్యక్షులు డి కిరణ్ కుమార్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా, అత్తర్, అనీష్, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, భాస్కర్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాగి అక్షయ్, యూత్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నరసింహ, నాగార్జున, నాగరాజ్, మెంటేపల్లి రాములు, గంధం చిట్టెమ్మ, మండల నాయకులు గోపాల్ పే ట మండల అధ్యక్షులు గణేష్ గౌడ్, గోపాల్ పే ట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, అబ్దుల్లా , వెంకటేష్ ,డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబి సీయోను చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** 2024 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని ఎంబి సీయోన్ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ ప్రసంగికులు పి. విజయ వర్మ రాజు.హాజరై క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాచీన స్వభావం వదలుకొని నూతన నవీన స్వభావం కలిగి జీవించాలని దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావం ఏసుక్రీస్తు లో కనిపిస్తుందన్నారు నీలో చీకటిని వదిలేసి వెలుగును ప్రకాశించమన్నారు మీరు క్రీస్తు నందు ఉండిన యెడల రూపాంతరం చెందుతారని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ పాత సంవత్సరముకు స్వస్తి చెప్పి నూతన సంవత్సర వేడుకలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు అనంతరం నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి నకేకును కట్ చేశారు రాత్రి ఎంబీ సీయోన్ చర్చిలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు చిన్నారులు చేసిన సాంస్కృత కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంఘ పాస్టర్ రెవ.రెండ్ గిద్యోన్ సంఘ చైర్మన్ జి. మోష వైస్ చైర్మన్ సి ప్రకాశం సెక్రటరీ జి.యోన. సంఘ నాయకులు ఆనంద్ సుదర్శన్ .ఫిలోగ్. ప్రతాప్ యాకోబ్. శేఖర్. రాజు ఎంబీసీ క్వయర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పథకాన్ని మధ్యవర్తుల ద్వారా కాకుండా ప్రభుత్వ అధికారులు అమలు చేయాలి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో మధ్యవర్తులు, స్థానిక ఏజెంట్ల ద్వారా ప్రజాపాలన పేరుతో ఆరు హామీల పథకం అమలుపై ప్రగతిశీల సమాజ్‌పార్టీ తెలంగాణ అధ్యక్షుడు మహ్మద్ మున్సిపల్ ఖాదర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని నేరుగా స్థానిక అధికారులు, మున్సిపల్ అధికారుల ద్వారా అమలు చేయుంటే ప్రాముఖ్యత లేకుండా పోతుందని చాల చోట్ల దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై ఆయన ఇప్పటికే మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి విన్నవించారు. అంతకు ముందు తెలంగాణ ప్రజలకోసం ఇలాంటి పథకాన్ని ప్రారంభించిన గౌరవనీయులైన ముఖ్యమంత్రిని శ్రీ ఖాదర్ అభినందించారు. ఫథకం విజయవంతం కావడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన ఫారాలను మున్సిపల్ అధికారులు లేదా ఇతర సిబ్బంది నేరుగా సేకరించి రశీదు పొందాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని తెలంగాణ ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్ కోరారు. సోమవారం తెలంగాణ ఆల్‌మేవాసంఘ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని క్యాంప్ కర్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ. మొదటి తేదీనే జీతాలు మంజూరు చేయాలని, ఆర్టీసీ కార్మికులనుప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణలోక తీసుకొని ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ విరమణ వయస్సు 61 సంవత్సరాలు వర్తింపచేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ ఏ వహీద్ షా, కోశాధికారి ఎండి రషీద్, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇష్రత్ అలి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హబీబ్ అబ్దుల్ రెహ్మాన్, నాయకులు, సయ్యద్ ఖాజా, జైనుల ఆబెడ్డీన్, యూసుఫ్ బిన్ నాసర్, మహమ్మద్ షా ఆలం ఉన్నారు.

## అయోధ్య శ్రీరాముని అక్షతల పంపిణీ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అయోధ్య శ్రీరామ మందిరంలో ఈనెల 22న బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పవిత్ర అక్షతల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ అక్షతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, నర్సిరెడ్డి, బలరాం, శ్రీనివాస్, రాము తదితరులు ఉన్నారు.

## సిలిండర్ మ్యానిడిటరీ చెకప్, ఈ కేవైసీ బయోమెట్రిక్ తప్పనిసరి ఇండియన్ గ్యాస్ డీలర్ ఊసు బాలకృష్ణ



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ప్రతి మూడు సంవత్సరాలకు ఓసారి సిలిండర్ మ్యానిడేటరీ చెకప్ తప్పనిసరి అని 236 ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఒకవేళ చేయని పక్షంలో సిలిండర్ నుండి ఏదైనా ప్రమాదం జరిగితే కంపెనీ నుండి ఎలాంటి ప్రమాద భీమా వర్తించదని తెలిపారు అదేవిధంగా సిలిండర్ ఈ కేవైసీ బయోమెట్రిక్ కూడా తప్పకుండా చేయాలని తెలిపారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల ప్రెస్ క్లబ్ ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ ను మండల మీడియా మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మండలం లోని మీడియా మిత్రులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ప్రెస్ క్లబ్ తరుపున అండగా ఉంటానని అన్నారు.సన్మానించిన మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సూర్య పత్రిక రిపోర్టర్ శ్రీకాంత్, ప్రజాపక్షం రిపోర్టర్ అశోక్ గౌడ్, జనం సాక్షి రిపోర్టర్ కిరణ్ కుమార్, టీ మీడియా రిపోర్టర్ కరుణాకర్, ప్రజా గొంతుక రిపోర్టర్ రమేష్, లు పాల్గొన్నారు.

# నెట్ బాల్ క్రీడలో గిరిపుత్రుల ప్రతిభ

### - దేశ రాజధాని ఢిల్లీలో జరిగే పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు - జనవరి 3 నుండి పోటీలు




**ధన్వాడ మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలలో ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ పాటవాలు ప్రదర్శించారు. జనవరి 3 నుండి 7 వరకు దేశ రాజధాని ఢిల్లీలో జరిగే 67వ జాతీయ స్థాయి పాఠశాల సమాఖ్య (ఎస్జీఎఫ్) నెట్ బాల్ అండర్ 14 మరియు అండర్ 17 బాలబాలికల పోటీలకు కొండా పూర్ గురుకులం నెట్ బాల్ మినీ స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు పరమేష్, సిద్ధు, అశోక్ ఎంపికయ్యారు. తెలంగాణ అండర్ 14 బాలుర నెట్ బాల్ జట్టు తరఫున వీరు ప్రాతినిధ్యం వహిస్తారు. అలాగే సిద్ధార్థ, అవినాష్ తెలంగాణ అండర్ 17 నెట్ బాల్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొండాపూర్ గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ మరియు నెట్ బాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ ఎం. రాజారాం మాట్లాడుతూ తమ విద్యార్థులు నెట్ బాల్ సహా వివిధ రకాల క్రీడలలో అద్భుతమైన ప్రతిభ కనబర్చుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత గొప్పగా రాణించాలని ఆకాంక్షించారు. ఢిల్లీ టోర్నీకి ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి ప్రదర్శన ప్రదర్శించి తెలంగాణ రాష్ట్రానికి, గురుకులానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా పీడీ నెట్ బాల్ కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ పోటీలకు ఎంపికైన తమ విద్యార్థులు ఇటీవల తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం గురుకుల్ విద్యాపీఠ్ లో డిసెంబరు 19 నుండి 22 వరకు జరిగిన పోటీలో ప్రతిభ చాటి నేషనల్ లెవల్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులం వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు, నాగమణి, పీఈటీ సుగుణాకర్ విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఎంపికల పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## వైభవంగా సామూహిక అయ్యప్ప స్వామి పడిపూజ

### - ముస్లిం సోదరులను సన్మానించిన గ్రామస్తులు



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీలో ఉన్న శివాలయం దేవాలయంలో అయ్యప్ప స్వాములతో కలిసి ముస్లిం సోదరులైన సయ్యద్ నాయుం పాషా, సయ్యద్ చాన్ పాషా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా అయ్యప్ప స్వామిని ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామం మొత్తం స్వామి నామస్మరణంతో భక్తి పాటలతో మారు మోగింది. అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం శివాలయంలో అయ్యప్ప స్వాముల పడిపూజ నిర్వహించినందుకు ముస్లిం సోదరులైన సయ్యద్ నయీమ్ బాబా, సయ్యద్ చాన్ పాషాను గ్రామ పెద్దలు నరసింహులు గౌడ్, సంపత్ కుమార్ శాలువాలు కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకటేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, ప్రవీణ్ ,సత్యనారాయణ చారి, అయ్యప్ప స్వాములు రంజిత్ కుమార్, సుభాష్ రెడ్డి ,సాయి , వెంకటేష్, గ్రామస్తులు సాయబన్న గౌడ్ ,నందకుమార్, పెంటన్న మల్లికార్జున్ గౌడ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

### - ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి - ఎస్ఎఫ్ఐ



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ సమీపంలో గల మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల ఇంటర్ 2వ సంవత్సరం చదువుతున్న రామ్ రెడ్డి అనే విద్యార్థి ఆత్మహత్య విద్యార్థి చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని సోమవారం ఈ పత్రిక ప్రకటనలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. ప్రశాంత్ మాట్లాడుతూ, ఉదయం 8 గంటలకు కళాశాల కు వెళ్లి విద్యార్థులతో మరియు కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడారు. విద్యార్థులు మాట్లాడుతూ రాత్రి సమయంలో హౌస్ ఇన్చార్జి ఉన్న ఎవరు. విద్యార్థులు పైన అంతస్థులో పడుకుంటే హౌస్ ఇన్చార్జి గ్రౌండ్ ఫ్లోర్ లో పడుకుంటాడు. విద్యార్థుల దగర పడుకోరని అన్నారు. ప్రిన్సిపల్ సరిగ్గా లేదని విద్యార్థుల అవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రిన్సిపాల్ కార్యాలయంలో ముందు ఆందోళన చేశారు.భోజనం కూడా సరిగ్గా పెట్టడం లేదని అన్నారు. తక్షణమే సమగ్ర విచారణ జరిపించి విద్యార్థి చావుకు కారణమైన వారిని కటినంగా శిక్షించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు నందు, ఈశ్వర్.రాము.భాను.పాల్గొన్నారు.

## కౌకుంట్లలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం





**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రం లో మహబూబ్నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభో త్సవం కౌకుంట్ల మండల నాయకులు ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జహంగీర్ ఆధ్వ ర్యంలో నిర్వహించా రు. కౌకుంట్ల మండలంలోని తుమ్మల స్టేడియం క్రికెట్ టోర్నమెంట్ నందు పూజా కార్యక్రమం అనంతరం, టాస్ వేసి క్రికెట్ క్రీడాకారులతో పరిచయం చేసుకొని, క్రికెట్ ను ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపీటీసీ కిష్టన్న, వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, పిఏసిఎస్ కృష్ణ గోపాల్, ఇస్రంపల్లి సర్పంచ్ శివరాజ్, విద్యా కమిటీ చైర్మన్ రాజు, మల్లేష్, వార్డ్ నెంబర్స్ నరేష్, రవీందర్ రెడ్డి, సాంబశివుడు,ఏపీజీవీబీ మేనేజర్, క్రికెట్ టీం క్రీడాకారులు, నీలి ఆంజనేయులు, వెంకటన్న ,తాహెర్, కుర్వా రవి,పుట్టపల్లి గ్రామస్తులు మరియు కౌకుంట్ల మండల గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు : కాంగ్రెస్ నాయకులు





**మద్దూరు మేజర్ న్యూస్ :** ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి మద్దూరు మండల పీఏసీస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూళ్ళ నర్సిములు, ను జెడ్పీటీసీ రఘుపతి రెడీ నీ వేరు వేరుగా శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సింలు, రఘుపతి రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి 6 గ్యారెంటిలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, కొత్త సంవత్సరంలో ఉమ్మడి మద్దూరు మండలం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**లింగాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి దాటిన మరుక్షణం నుంచి యువకులు, విద్యార్థులు కేరింతల మధ్య ఆనందంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. చిన్న పెద్ద తారతమ్య భేదాలు లేకుండా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు, యువతులు వివిధ రంగులతో అందంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన రంగవల్లికలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం వెల్లు వెరిసిన నేపథ్యంలో సెల్ ఫోన్ల ద్వారానే యువత నూతన సంవత్సర సంబరాల శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముఖాముఖి శుభాకాంక్షలు తెలుపుకొని సాంప్రదాయ కట్టుబాట్లు ఈ ఏడాది మృగ్యమ య్యాయి. ఎవరు చూసిన సెల్‌ఫోన్ల ద్వారానే సందేశాలు పంపించడం కాక వచ్చిన సందేశాలను చూసుకోవడం పై నిమగ్నమయ్యారు. కాగా స్థానిక కోదండ రామస్వామి,ఆంజనేయ,అయ్యప్ప దేవాలయాల్లో భక్తులు వెళ్లి పూజలు చేశారు.

## ఎమ్మెల్యే విజయుడు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అయిజ యువనాయకులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం నూతన శాసనసభ్యులు విజయుడు ఎమ్మెల్సీ చెల్లా వెంకట్రామిరెడ్డి లను మర్యాదపూర్వకంగా కర్నూల్ లోని వెంకటరామిరెడ్డి స్వగృహం నందు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఐజ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తెలియజేశారు అనంతరం పూల మొక్కలను బహుకరించారు. అలాగే ఆర్ కిషోర్ ని ఆయన స్వభావం నందు మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల మొక్కను బహుకరించారు. అనంతరం యువ నాయకులు మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం నియోజకవర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెనిన్ బాబు, కర్రె బీసు రవి ఎస్ టిడిపి అంజి గజ్జి ఆనంద్ లు ఉన్నారు.

## శానిటేషన్ సిబ్బందితో కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్న మున్సిపల్ చైర్మన్



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న శానిటేషన్ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అయిజ పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ నూతన సంవత్సర వేడుకలను మనం నివాసం ఉండే పట్టణాన్ని శుభ్రంగా ఉంచి మనల్ని అనేక రోగాల నుండి కాపాడుతున్న ఈ శానిటేషన్ సిబ్బందితో జరుపుకోవడం చాలా సంతోషాన్నిస్తుందని తెలిపారు. సిబ్బందికి ఏ ఆపద వచ్చిన ఏ కష్టం వచ్చినా కచ్చితంగా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. నేను చైర్మన్గా ఎన్నిక కాబడిన నాటి నుండి పురపాలక సిబ్బంది జీవితం 12,000 నుండి 15000 వరకు పెంచడం జరిగిందని అలాగే ప్రతి ఆరు నెలలకు ఒకసారి సబ్బులు నూనె రేడియం జాకెట్లు తదితరు వాటిని వాళ్ళ ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని వారికి ఇవ్వడం జరిగిందని చెప్పుకొచ్చారు. అలాగే ఈ సంవత్సరం పట్టణ ప్రజలందరూ పట్టణాన్ని తమ వంతు బాధ్యతగా శుభ్రంగా పెట్టుకొని శానిటేషన్ సిబ్బందికి సహకరిస్తూ మున్సిపల్ అధికారులకు సహకరిస్తూ సంతోషంగా జీవించాలని ప్రతి ఒక్కరిని ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి మరోసారి శుభాకాంక్షలు పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న తో పాటు జవాన్లు స్వీపర్లు ఇతరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బృంగి ఆనంద్ కుమార్





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన చారకొండ మండల ఎంపీడీఓ జయసుధ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం విషయం తెలుసు కున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మృతురాలి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలు వేసి ఘనంగానివాళులర్పించారు, జయసుధ ఆకస్మిక మృతి బాధాకరమన్నారు, అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ కార్మికుడు గోరటి వెంకటయ్య అనారో గ్యంతో మృతి విషయం తెలుసుకున్న ఆనంద్ కుమార్ వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి 3వేల ఆర్థిక సాయం అందించారు, వెంకటయ్య కుటుంబానికి మున్సిపల్ నుండి సహాయం అందించాలని మున్సిపల్ కమీషనర్ ను కోరారు, ఆయన వెంట కౌన్సిలర్ లు గోరటి శ్రీనివాసులు, పద్మ చిన్న, బాలు నాయక్, కో ఆప్షన్ సాబీర్,మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు, మాజీ ఎంపీటీసీ రాంపర్వతాలు,యువ నాయకులు పడకంటి వెంకటేష్, శివ ఉన్నారు.

## ఆర్యవైశ్యులు ఐక్యమత్యంతో ఉండాలి - జిల్లా అధ్యక్షుడు బచ్చురామకృష్ణ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్యులందరూ ఐక్యమత్యంతో ఉండి ముందుకు సాగాలని నాగర్కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు, అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు, జిల్లాలో ఆర్యవైశ్యుల సభ్యత్వాన్ని పెంచడంతోపాటు నూతన కమిటీల ఎన్నిక త్వరలోనే నిర్వహిద్దామని రామకృష్ణ చెప్పారు, ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్ కోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శిచి గుల్లపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంప శ్రీనివాస్, పి ఆర్ ఓ మిరియాల రాజయ్య, వాస శేఖర్, శివాలయం శ్రీనివాస్, వెంకటేష్, ప్రవీణ్, అవోప పాధ్యక్షుడు సతీష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## విజయంతో పాలమూరు కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలి - ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గొప్ప విజయం సాధించి మహబూబ్ నగర్ కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్‌లో 67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి హాన్డ్ బాల్ చాంపియన్షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమలో పాల్గొని క్రీడలను ప్రారంభించి ప్రసంగించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సర్వసాధారణం అని, అయినా మంచి లక్ష్యం నిర్దేశించుకొని మంచి ప్రణాళిక, ఉన్నతమైన శిక్షణ ఇచ్చే టీచర్ల పర్యవేక్షణ లో మీరందరూ ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని ఆయన క్రీడా కారులను కోరారు. ఈ నూతన సంవత్సరం మంచి లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు పోవాలి అని ఆయన తెలిపారు. క్రీడలకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ రవీందర్, 22 వ వార్డు కౌన్సిలర్ రష్మిత ప్రశాంత్, సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ యు శాంత, మహ్మద్ అబ్దుల్ రెహమాన్, టి సురేష్ కుమార్, జగన్ మోహన్ గౌడ్, నిరంజన్, రాజేందర్ రెడ్డి 67వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి హాన్డ్ బాల్ బాయిస్ అండ్ గర్ల్స్ చాంపియన్షిప్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## కె.టి.అర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ కు సోమవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కె.టి.అర్ మాట్లాడుతూ మీలాంటి మేదావివర్గం అసెంబ్లీలో లేకపోవడం ప్రజలకు, పార్టీకి నష్ట మన్నారు. రాబోవు కాలంలో మీ సూచనలు, సలహాలతో పార్లమెంట్ ఎన్నికలకు పార్టీని సిద్ధం చేద్దామని కేటీఆర్ చెప్పారు. పార్టీ కార్యక్రమాలకు సమయం ఇవ్వాలని కోరుకుంటూ మీకు, మీ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు కేటీఆర్ తెలిపారు.

## బుద్ధారం గండి ఆలయంలో భక్తుల సందడి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు కొత్త సంవత్సరం కావడం, సెలవు ఉండడంతో కుటుంబ సమేతంగా దేవాలయాల దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు గండి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు గావించారు అక్కడ ఉన్న ఈవో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు పూజారులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తూ పూలతో అలంకరించారు.

## విక్టరీ షాడో ఖాన్ కరాటే అకాడమీ న్యూ ఇయర్ సంబరాలు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విక్టరీ షాడో ఖాన్ అకాడమి వారు శ్రీ కోదండ రామస్వామి దేవాలయం దగ్గర కేకు కట్ చేసి న్యూ ఇయర్ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాస్టర్ సురేందర్ నిఖిల్ యాదవ్ భాను ప్రకాష్ డి రాజు మైత్రి శివ జై పవన్ కుమార్ యాదవ్ కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రినీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మక్తల్, దేవరకద్ర ఎమ్మెల్యేలు



**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి.అనంతరం 46 జీవో గురించి ముఖ్యమంత్రితో చర్చించి, 46 జీవోను రద్దు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన మక్తల్ ,దేవరకద్ర ఎమ్మెల్యేలు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి ఈ సమస్యపై స్పందిస్తూ 46 జీవో పై త్వరలోనే సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి.

# చిరు వ్యాపారుల జీవితాలతో అడుకుంటున్న మున్సిపల్ చైర్మన్

- డబ్బాలు వేయిస్తామని డబ్బులు వసూలు
- మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అవినీతి గుట్టు విప్పుతాం
- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** చిరు వ్యాపారుల జీవితాలతో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఆడుకుంటున్నాడని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు చెప్పారు. సోమవారం వనపర్తి రాజీవ్ చౌరస్తా లో ఉన్న మున్సిపల్ స్థలంలో వ్యాపార డబ్బాలు వేయిస్తానని ఒక్కొక్కరితో 50వేల చొప్పున 8లక్షలు గట్టు యాదవ్ తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వెంకటేష్, చీర్ల సత్యం,విభూది నారాయణ,లక్ష్మి రవి యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, సతీష్ కుమార్ లు ఆరోపించారు. వనపర్తి లో ప్రభుత్వ స్థలాలకు దిక్కేలేకుండా పోయిందన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో చిరు వ్యాపారస్తులు జీవన ఉపాధి కొరకు మున్సిపల్ స్థలాన్ని ఉపయోగించుకుంటున్నారని వారు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ 8 నెలల క్రిందట చిరు వ్యాపారస్తుల డబ్బాలను అక్కడి నుండి తొలగించి భయభ్రాంతులకు గురిచేయడం జరిగిందని వారు చెప్పారు . ఇది జరిగిన కొన్ని రోజుల తర్వాత చిరు వ్యాపారస్తులు అందరూ కలిసి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ను కలవగా ఆ చిరు వ్యాపారస్తుల నుంచి ఒక్కరొక్కరి దగ్గర 50వేలు తీసుకొని వారికి మున్సిపాలిటీ తరఫునుంచి రసీదు ఇవ్వలేదని వారు తెలిపారు. చిరు వ్యాపారస్తులు ఎన్నిసార్లు కలిసిన అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తు వచ్చాడని కాంగ్రెస్ కౌన్సిలర్లు చెప్పారు. ఇలా 8 నెలల నుంచి చిరు వ్యాపారస్తులు చైర్మన్ను కలిసిన డబ్బాలు వేయించలేదని తెలిపారు. రెండు రోజుల కిందట చైర్మన్ చిరు వ్యాపారస్తులను పిలిచి మీ డబ్బాలను మీరే వేసుకోండి అని పురమాయించాడని చిరు వ్యాపారులు చెప్పిన్నట్లు వారు చెప్పారు. విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్స్ అందరూ కలిసి రాజీవ్ గాంధీ చౌరస్తాలో ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి పరిశీలించామని తెలిపారు. అక్రమంగా జరుగుతున్న పనులను నిలిపివేసిన్నట్లు వారు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ చిరు వ్యాపారుల నుంచి 50 వేల చొప్పున దాదాపుగా ఆరు లక్షల రూపాయలు ముట్టినావని చిరు వ్యాపారస్తులు చెప్పరని వారు చెప్పారు. తీసుకున్న డబ్బులను చైర్మన్ మున్సిపల్ ఆఫీసులో జమ చేసి వ్యాపారస్తులకు రసీదు ఇవ్వాల్సి ఉందన్నారు. మున్సిపల్ అధికారులకు తెలుపకుండా ఒక కాంట్రాక్టర్ ద్వారా పనులు చేయిస్తుండగా నిలిపి వేసిన్నట్లు వారు చెప్పారు. మనము రాజుల కాలంలో ఉన్నామా, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా, మీరే డబ్బులు తీసుకొని మీరే ఖర్చు పెట్టడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు . వనపర్తి పట్టణ ప్రథమ పౌరుడవు గా ప్రభుత్వ స్థలం అనుకున్నావా, నీ సొంత జాగీర్ అనుకున్నావా అని వారు నిలదీశారు. చిరు వ్యాపారస్తులకు మున్సిపాలిటీ నుండి శాశ్వత కాంప్లెక్స్ కట్టించి వారికి కేటాయించాలని వనపర్తి పట్టణ కాంగ్రెస్ కమిటీ మున్సిపల్ కౌన్సిలర్స్ కోరారు. తీసుకున్న డబ్బు లో ఖర్చు కాని మిగతా డబ్బులు ఆ చిరు వ్యాపారస్తులకు తిరిగి చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జయసుధ మధు గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సింగోటం, అస్లాం, శశాంక్, లతీఫ్, కాజల్, ఆఫీస్ ,సమీర్, రవి సాగర్, బాలుటి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలతోనే పేదల అభ్యున్నతి







**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సంత బజారులో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వికసిత్ భారత్‌సంకల్ప యాత్ర నోడల్ అధికారి నరసింహారాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారిధ్యంలో కేంద్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతే ధ్యేయంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు .కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలలో వీధి వ్యాపారస్తులకు బ్యాంకుల ద్వారా ముద్ర యోజన, కులవృత్తులకు విశ్వకర్మ యోజన పథకాలు ఎంతో దోహదపడతాయని బ్యాంకు మేనేజర్ నరసింహారాజు తెలిపారు. పేదలకు ఉజ్వల పథకం కింద ఉచితంగా సిలిండర్లు అందించారని గ్యాస్ ఏజెన్సీ నరసింహారెడ్డి తెలిపారు.కేంద్ర పథకాలను ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ సుమతి రమేష్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, మండల అధ్యక్షుడు దశరథ్, గ్రామ సర్పంచ్ మోహన్ గౌడ్, సెక్రెటరీ సంతోష్, ఎంపీటీసీ ఉషారాణి, కో ఆప్షన్ నెంబర్ మహిముద్, ఏఎన్ఎం పద్మ, మహిళా సమైక్య బుక్ కీపర్ కృష్ణవేణి, గ్రామస్తులు టీచర్ గోపాల్, గంజి వెంకన్న, వెంకటేష్, కమ్మరి శ్రీను, ఆవుల రాజు, లంకల రవి, సూరి, దేవ, శ్రీకాంత్ యాదవ్, ముని, చంద్రి, శ్రీను, శంకర్, రాము, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శాఖాపూర్ నుంచి ఆర్టీసీ బస్సు సేవల పునరుద్ధరణ



శాఖాపూర్ గ్రామంలో ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభిస్తున్న గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బాలరాజ్ యాదవ్

**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సు సేవలను సోమవారం పున ప్రారంభించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ చిన్న బాలరాజు యాదవ్ ఆర్టీసీ బస్సుకు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కొల్లాపూర్ నియోజక వర్గ కేంద్రం నుంచి శాఖాపూర్ గ్రామం మీదుగా వనపర్తి జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయాయని గుర్తు చేశారు. బస్సు సేవలు లేక శాఖాపూర్ కదిరేపాడు మైలారం గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన మంత్రి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి వెంటనే ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించేందుకు కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా బాలరాజ్ యాదవ్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు మంత్రి జూపల్లికి, ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద బాలారాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేంద్రం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 167వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మిడ్జిల్ మండలం చిలువేరు గ్రామానికి చెందిన అంజనేయులు 25 డిసెంబర్ 31 సందర్భంగా ఆదివారం రాత్రి తన గ్రామంలో స్నేహితులతో కలిసి అంజనేయులు వేడుకలు జరుపుకున్నారు రాత్రి మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన అత్తగారింట్లో ఉన్న తన భార్యాపిల్లల వద్దకు వెళ్లి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటానని తన స్నేహితులతో చెప్పాడు మిడ్జిల్ మండల కేంద్రంలో ఉన్న తన భార్య రేణుకకు ఫోన్ చేసి కేక్ తీసుకొని వస్తాను అని చెప్పి ద్విచక్ర వాహనంపై చిలువేరు నుండి రాంపేటకు వెళ్లగా రాంపేటలో కేక్ తీసుకొని మిడ్జిలకు బయలుదేరాడు రాజా వద్ద 167 జాతీయ రహదారిపై ఉన్న కేఎల్ఐ బ్రిడ్జి వద్ద అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో ఆంజనేయులు మృతి చెందాడు విషయాన్ని తెలుసుకున్న టోల్ ప్లాజా సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు ఘటన స్థలానికి చేరుకొని మృతుని వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు తెలిపారు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు మృతదేహాన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ద్విచక్ర వాహనం స్థంభానికి ఢీకొని యువకుడు మృతి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనం స్థంభానికి ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన నవాబ్ పేట మండల కేంద్రములో ఆ కుటుంబాన్ని తీవ్ర శోక సంద్రంలో మునిగిపోయారు.సంఘటన వివరాల ప్రకారం నవాబ్ పేట మండల కేంద్రానికి చెందిన ఎరుకలి అనసూయ ఒక్కగానొక్క కొడుకు సాయి కుమార్(21) తన స్నేహితులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుంటున్న సందర్భంగా ద్విచక్ర వాహనంపై తిరుగుతూ మార్కెట్ యార్డు సమీపంలో అదుపు తప్పిన ద్విచక్ర వాహనం స్థంభానికి ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతిచెందడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఆ కుటుంబం లో తీవ్ర విషాదం నెలకొంది. మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట టీ స్టాల్ ఏర్పాటు చేసిన సాయి కుమార్ తన తల్లికి చేదోడువాదోడుగా ఉండేవాడు ఆ తల్లికి ఒంటరిని చేసి పోయాడని గ్రామం లో విషాదం నెలకొంది.

## షార్ట్ సర్క్యూట్‌తో టీ స్టాల్ దగ్ధం : లక్ష రూపాయల ఆస్తి నష్టం



**మరికల్ మేజర్ న్యూస్ :** మరికల్ మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు కు శివగంగ వాటర్ ప్లాంట్ దగ్గర ఉన్న బసాయపల్లి వెంకటమ్మ అనే మహిళ టీ పాయింట్ ఆదివారం రాత్రి ఎలక్ట్రికల్ సర్క్యూట్ వల్ల షాపు దగ్ధం అయి డబ్బాలో ఉన్న ఫ్రిడ్జ్, ఇతర సామాన్లు దగ్ధమై దాదాపు లక్ష రూపాయలపైగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న మరికల్ పట్టణానికి చెందిన సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ సంగిరెడ్డి సూర్యమోహన్ రెడ్డి సోమవారం బాధిత మహిళలకు 10,000 ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద మహిళా కావడంతో ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. వారి కుటుంబాన్ని అన్ని రకాల ఆదుకుంటామని కూడా తెలియజేయడం జరిగింది. సూర్యచంద్ర ఫౌండేషన్ సభ్యులు పి నరసింహ, పి రాఘవేందర్, సత్యన్న, రామకృష్ణారెడ్డి, శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, ఎల్ఐసి రాములు, నాగరాజు, అడిగోని శేఖర్, రాము, జోగు ఎల్లప్ప, హనుమంత్ రెడ్డి, పెద్ద లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే దంపతులు

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కొత్త సంవత్సరం మొదటి రోజైన సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆయన సతీమణి శారదా రెడ్డిలు తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. వనపర్తి నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

# ప్రజల చెంతకే ప్రజా పాలన తీసుకొచ్చాం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** ప్రజల చెంతకే ప్రజాపాలన తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అంది అభివృద్ధి చెందినప్పుడు మన కష్టానికి తగిన ప్రతిఫలం దొరుకుతుందన్నారు. అభయహస్తం పేరున ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ప్రజాప్రభుత్వం లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, లింగంనాయక్, అజ్మత్ అలీ, అవేజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ 'అయోధ్య' అక్షింతలు : జైశ్రీరామ్ నామస్మరణతో అక్షింతల తరలింపు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** వందల సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో భవ్య శ్రీరామమందిర నిర్మాణం జరుగుతోందని, జనవరి 22న జరిగే బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం యావత్ హిందూసమాజానికి గొప్ప పర్వదినమని విశ్వహిందూ పరిషత్ నాయకులు, రాజాపూర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు, రాజాపూర్, మల్లేపల్లి గ్రామ పెద్దలు, భక్తులు పేర్కొన్నారు. సోమవారం ఇంటింటికీ 'అయోధ్య' అక్షింతలను రాజాపూర్ మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ దేవాలయంలో వేద పండితులతో అక్షింతలకు ప్రత్యేక పూజలు, భక్తితో కూడిన భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా మల్లేపల్లి గ్రామానికి గ్రామస్తులు, భక్తులు అక్షింతలను తీసుకునివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదు శతాబ్దాల నిరీక్షణ తర్వాత సాఫల్యమైన అయోధ్య రామాలయ ప్రాణ ప్రతిష్ఠ జనవరి 22న జరుగుతుందన్నారు. జనవరి 1, 2వ తేదీల్లో ప్రతీ ఇంటికి అక్షింతలు చేరేలా శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. పాలనాదక్షుడైన అయోధ్య రాముడిని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ధర్మం, న్యాయం నాలుగు పాదాలుగా నడిపించాలని వారు కోరారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ దేశ వ్యాప్తంగా చేపట్టిన జన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా అయోధ్య బాలరాముని అక్షింతలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాపాలనకు సర్వం సిద్ధం

### - ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు - ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ - మొత్తం 14 కౌంటర్లు ఏర్పాటు



**గోపాల్ పేట్:** మండల కేంద్రంలో నేడు జరగబోయే ప్రజాపాలన కార్యక్రమాని కి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజా పాలన గ్రామసభల్లో అర్హులు ఈ దరఖాస్తులు నిలిపి అధికారులకు సమర్పించాలి. కుటుంబ యజమాని కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఆధార్ రేషన్ కార్డు నెంబర్లను తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంది కులం, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్, వృత్తి, చిరునామా తదితర వివరాలు నింపాలి. ఐదు పథకాలకు ఒకే ఫామ్ అభయ హస్తం పథకం ద్వారా మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు అవసరమైన వివరాలు పొందుపరచాల్సి ఉంది. వీటితోపాటు దరఖాస్తుదారుడి ఫోటో రేషన్ కార్డ్ కుటుంబ సభ్యుల జిరాక్స్ లను జతపర్చాలి. దరఖాస్తు సమర్పించిన తర్వాత అధికారులు ప్రజాపాలన దరఖాస్తు రసీదును దరఖాస్తుదారులకు అందిస్తారు ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు మండల అధికారులకు బాధ్యతలు అప్పగించారు. మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు మళ్లీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు దరఖాస్తుల స్వీకరణ సమయంలో గ్రామం లోని ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి వార్డ్ కు ఒక కౌంటర్ చొప్పున మొత్తం 14 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు ఒకవేళ గ్రామ సభ నిర్వహించే సమయంలో అందుబాటులో లేనివారు ఈ నెల ఆరో తేదీ లోగా సంబంధిత జిపి కార్యాలయంలోని దరఖాస్తులు సమర్పించే వెసులుబాటు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హుస్సేనప్ప, గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి హుస్సేనయ్య, కారోబార్ బాబు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రులను కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే









**దేవరకద్ర (కౌకుంట్ల)మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వైద్య ఆరోగ్య, మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహా నీ, ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నీ, మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ మరియు కొత్తకోట ఎక్సైజ్ సీఐ విక్కీ ఓంకార్ మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2024 సంవత్సరాన్ని కార్మికుల పోరాటాల సంవత్సరంగా ప్రకటిస్తున్నాం



## - కేంద్ర కార్మిక సంఘాలు వెల్లడి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశ కార్మికులకు సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతరేక 4 లేబర్ కోడ్ లను తీసుకవచ్చి మోడీ ప్రభుత్వం ఆధునిక బానిసత్వాన్ని సృూఎష్టించిందని కేంద్ర కార్మిక సంఘాల నేతలు మండిపడ్డారు. నేడు దేశంలో కార్మికవర్గం అనేక సమస్యలు, సవాళ్ళను ఎదుర్కొంటుందని, 2024 సంవత్సరాన్ని కార్మికుల పోరాటాల సంవత్సరంగా ప్రకటిస్తున్నామని, కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక నిరంకుశ మోడీ పాలనను 2024లో అధికారం నుండి పడగొట్టలని కార్మికులకు, ప్రజలకు వారు పిలువునిచ్చారు. హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో సోమవారం నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించింది. ఈ సమ్మేళనంలో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. యూసఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, ఉపప్రధాన కార్యదర్శి ఏం. నరసింహ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు ఎంకే బోస్, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి నాగేశ్వరరావు, టి.ఎస్.ఆర్.టి.సి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రేమ్ పావని, బి చంద్రయ్య,రాష్ట్ర కార్యదర్శులు ఓరుగంటి యాదయ్య, కే కరుణ కుమారి తదితరులు 103 వసంతాల చారిత్రక ఏఐటీయూసీ రూపొందించిన 2024 సంవత్సర డైరీ ను ఆవిష్కరించారు. అనంతరం ఎండి. యూసఫ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కార్మికులు క్రూరమైన దోపిడీకి గురయ్యారని తెలిపారు. కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తూ మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడులను ఎదుర్కొనేందుకు కార్మిక సంఘాలు బలమైన పోరాటాలు నిర్వహించవలసిన అవసర ముంద న్నారు. ఎస్. బాలరాజ్ మాట్లాడుతూ మోడీ నేతృఎత్వంలోని బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక ప్రజా స్వామ్యానికి వ్యతిరేకంగా పారిశ్రామిక అరా చకాలను సమర్థిస్తూ కార్మికుల సమస్యలకు చట్టపరమైన పరిష్కారానికి అన్ని మార్గాలను లాక్కుం టోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరియు భారతదేశాన్ని రక్షించడానికి, కార్మిక సంఘాలు కలిసి పోరాడాలని పిలువు నిచ్చారు. పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ బడా కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ దేశ ప్రజలను దోపిడీ చేయడానికి బీజేపీ కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను అనుసరిస్తుందని ఆరోపించారు. బీజేపీ హానికరమైన విధానాలను సమిష్టిగా వ్యతిరేకించాల్సిన సమయం ఆసన్న మైందని, ఇందుకు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఏకమై పట్టుదలతో ఉద్యమాలు నిర్మించాలని కోరారు. కే సూర్యం మాట్లాడుతూ రాష్ట్రంలో గత కెసిఆర్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసి తీవ్ర నిర్బంధానికి గురిచేసిందని, సమ్మెలు, నిరసనలపై ఉక్కుపాదం మోపి, అణిచివేతలకు పాల్పడినందుకు కార్మికులు, ప్రజలు చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఎంకే బోస్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, రక్షణ మరియు గౌరవాన్ని నిరాకరించే క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో కార్మిక సంఘాలు ఐక్యత చాటాలన్నారు. రెబ్బ రామారావు మాట్లా డుతూ మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలుగా స్పష్టంగా కనిపిస్తున్నాయని, కార్మికుల హక్కులను రక్షించే బాధ్యత కార్మిక సంఘాలదేనని, ఇందు కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమ్మేళనంలో పి.ప్రేమపావని వందన సమర్పణ చేయగా, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రవిచందర్, ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వి రత్నాకర్ రావు, సిఐటియు నాయకురాలు ఎస్వీ రమ, ఐ.ఎఫ్. టి.యు నాయకురాలు ఎస్.ఎ.ల్ పద్మ, ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ కన్నా, టిఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వాభిమాన పోరాటాలకు భీమా కోరేగావ్ స్ఫూర్తి

–దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 1): స్వాభిమాన పోరాటాలకు భీమా కోరేగావ్ స్ఫూర్తి అని అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షుడు యు.రమేశ్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ మార్టిన్ కమిటీ సభ్యుడు కే.దస్తప్ప అన్నారు. సోమవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ నుంచి బీ.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. భీమా కోరేగావ్ 206వ దినోత్సవం సందర్భంగా స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఆ యుద్ధంలో అమరులైన మహార్ వీరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జై భీమ్ యూత్ అధ్యక్షుడు సాయికుమార్, యువజన సంఘాల నాయకులు దాము, అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కృూఎష్ణ,అంబేద్కర్ సంఘం బొంరాస్ పేట మండల అధ్యక్షుడు డి.శ్రీనివాస్, డి.కృూఎష్ణ, ప్రవీణ్, యు.వెంకట్, హనుమంతు, కే.సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి అయోధ్య రామ అంక్షింతలు పంపిణీ



కందుకూరు, మేజర్న్యూస్ ( జనవరి 01):అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇంటింటికి అంక్షితల పంపిణీ కార్యక్రమంలో నిర్వహించారు.సోమవారం అయోధ్య రామ మందిర నుండి వచ్చిన అంక్షితలను సోమవారం మండల పరిధిలోని కొత్తూర్, కందుకూరు పలు గ్రామాలలో ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మీగడ శ్రీకాంత్, పాశం శ్రీనివాస్, దయ్యాల రాజు, కర్నాటి రాకేష్, ప్రవీణ్,తోకల శ్రీనివాస్, బొమ్మకురి సుధాకర్,గుంద్ర సుధాకర్రెడ్డి, చిన్న ఐలయ్య,అంజిరెడ్డి, కందడి శ్రీరామ్,నవీన్, ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కరోన కదలికలు - కవితా సంపుటి ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఉపాధ్యాయుడు బీసీ ఉద్యమ కారుడు తెలంగాణ కవుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుతారపు వెంకట నారాయణ రచించిన కరోన కదలికలు - వుస్తక ఆవిష్కరణ విద్యానగర్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయం లో జరిగింది. రాజ్యసభ సభ్యుడు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృూఎష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై వుస్తకాన్ని ఆవిష్కరించారు.సోషల్ మీడియాను ఉపయోగించుకొని కవులు తమ ఆలోచనలతో సమాజ మార్పుకు చైతన్యానికి దోహద పడాలని ఆర్కృూఎష్ణయ్య కోరారు. సమకాలీన సమాజాన్ని గమనిస్తూ సమాజం లోని కుళ్ళును కడిగేసే రచనలు సుతారం కలం నుండి జాలువారుతున్నాయని ఆయన అభినందించారు.ఈ సంధర్భంగా జరిగిన కవిసమ్మేళ్ల నం లో 10మంది కవులు కవితా గానం చేశారు. ఎన్వీ రఘువీర్ ప్రతాప్ అనుముల ప్రభాకరా చారి దొంతరబోయిన దైవాదీనం గజవెల్లి దశరథ రామయ్య డాక్టర్.వున్నా విజయ లక్ష్మి రుద్రంగి రమేశ్ వలీహుస్సేన్ ఎండీ అబ్దుల్ రషీద్ టీకే చారి కవితా గానం చేశారు. కవి వెంకట నారాయణ తన కవితా ప్రస్థానాన్ని వివరించారు.కవితా గానం చేశారు.కవులను ఆర్. కృూఎష్ణయ్య సత్కరించారు.



నూతన సంవత్సర సందర్భంగా సోమవారం కార్పొరేటర్ నివాసంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదమ్మ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి , నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి గజను ఆమెకు బహుకరించారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాప్రా,మేజర్ న్యూస్ :

# శ్రీ విజయ గణపతి ఆలయంలో మహా సుదర్శన హెూమము



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః కొత్తపేటలో కొలువైన శ్రీ విజయ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు విస్వక్షేణారాధన మహా సుదర్శన హోమము మహా పూర్ణాహుతి, జల సంప్రోక్షణ, తిల కదారణ, అక్షితలు, వేద ఆశీర్వచనం, తీర్ధ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు గట్టు తెన్న రంగాచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రద్ధా భక్తులతో విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు, ఆలయ ప్రతినిధులు, తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు పురుషోత్తమ్ అయ్యలవార్, టి. సురేందర్, ఆలయ కమిటి సభ్యులు రంగం ఎల్లయ్య, లోడి నర్సింహ్మాగౌడ్, కడారి యాదయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిటిడి రూపొందించిన క్యాలెండర్ ని ఏడుకొండల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన సంవత్సరం క్యాలెండర్ ను గట్టు తెన్నా రంగాచార్యులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.



నూతన సంవత్సర సందర్భంగా కుషాయిగూడ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయం లో సోమవారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారి కోరుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం చక్రిపురం చౌరస్తా అమ్మవారి గుడిలో కార్పొరేటర్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మారుతి కాలనీలో హరిబాబు యాదవ్ నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో వీరేశం చైర్మన్ సంకురి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి , తాళ్ల వెంకటేష్ గౌడ్ నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అల్లదుర్గం శ్రీనివాస్ ,విజయ్ కుమార్ మెర్ తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :

## బిఎన్రెడ్డినగర్లో జై శ్రీ రామ్ నినాదాల మధ్య అక్షితల పంపిణీ

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్కెడినగర్ శ్రీ లక్ష్మి నరసింహస్వామ ఆలయం, బిఎన్రెడ్డినగర్లోని శ్రీ ధ్యాస ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఇంటింటికి శ్రీ రాముని అక్షితల కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఇంటింటికి శ్రీరాముని అక్షితలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయోధ్య శ్రీ రామ జన్మభూమి ప్రారంభోత్సవం సందర్భంగా ముందుగా శ్రీ రాముల వారికి పూజ చేసిన యజ్ఞ అక్షితలు భక్తులందరికి ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతంది.




సన్మానం ః కళానిలయం అధినేత ఏ.సురేందర్ పుష్పలత ఆధ్వర్యంలో వైఎస్ఆర్మూర్తి,సుంకరి తదితరులు పాల్గొన్నారు. ప్రతిభావంతులను సత్కరించారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. –ముషీరాబాద్మేజర్న్యూస్

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి



**పానగల్ (మేజర్‌న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సోమవారం హైదరాబాదులోని ముఖ్య మంత్రి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజల తరపున జూపల్లి కృష్ణారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాతో పాటు తాను ఇంచార్జ్ మంత్రిగా కొనసాగుతున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామ సభలో ప్రజల నుంచి వస్తున్న స్పందన పై మంత్రి జూపల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు.

## ఐదో తరగతిలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులకు జనవరి 6 తుది గడువు

**లింగాల మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, సాధారణ గురుకులాల్లో 2024-25 సంవత్సరానికి 5వతరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశపరీక్షకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 2023-24 విద్యా సంవత్సరంలో నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయ్యిందని జనవరి 6వ తేదీ తుది గడువు అన్నారు. అర్హులైన వారు నిర్దేశిత వెబ్సైట్ www.tswreis.ac.in లేదా tgcet.cgg.gov.in లేదా https:///tgtwgurukulam.telan-gana.gov.in లేదా mjptbcwreis 14లో రూ.100లు పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీ ఆదివారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే ఎంఎం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది అని ఆయన అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అంది, ప్రజలు అభివృద్ధి చెందినప్పుడు మన కష్టానికి తగిన ప్రతిఫలం దొరుకుతుంది అని ఆయన అన్నారు. అందుకే ప్రజా పాలన ను ప్రజల చెంతకు తెచ్చేందుకు అభయ హస్తం పేరున ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమం ప్రారంభమైంది అని, ప్రజలు ప్రభుత్వ అధికారులు అందరూ ప్రజాపాలన కార్యక్రమానికి సహకారిస్తున్నారు అని ఆయన. ప్రతి లబ్దిదారునికి సంక్షేమ ఫలాలు అందించాలనే ది ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు నూతన సంవత్సర కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఆజ్మత్ అలి, అవేస్, సిజె బెనహర్, ఐఎన్‌టియుసి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల '7' న (4) పుస్తకాల పరిచయ సభ

**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ సాహితి సంస్థ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో (రాష్ట్ర తెలంగాణ సాహితి అధ్యక్షులు వల్లభాపురం జనార్దన రచించిన) (4)పుస్తకాల పరిచయ సభ ఈ నెల '7'న ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నట్టు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు ఎం.డి ఖాజా మైనుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని, మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేశామని ప్రకటనలో తెలిపారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన మక్తల్ పట్టణం

### - పట్టణ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో కలశ ఊరేగింపు - హాజరైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి







**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** మక్తల్ పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర సోమవారం అఖిలభారత అయ్యప్ప దీక్షా సమితి ఆధ్వర్యంలో హరిహర సుతుడు, శబరిమల అయ్యప్ప స్వామి 41వ మహా పూజ కార్యక్రమం అశోక్ గౌడ్, తాళంపల్లి అనిల్ గురుస్వాముల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో కలశ ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్పస్వామి మహా పూజ వేడుకలకు మక్తల్ పరిసర గ్రామాల తో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి మహాపూజ వేడుకల్లో పాల్గొని తరించారు. 41 వ మహా పూజ సందర్భంగా అశోక్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు తెల్లవారుజామున వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి హెూమం, గోపూజ, కలశ స్థాపన చేపట్టారు. అనంతరం మఖ్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలసిన శ్రీ ఉమా మహేశ్వరాలయం వద్ద కలశ పూజ కార్యక్రమం నిర్వహించి శ్రీ ఉమా మహేశ్వరాలయం నుండి పట్టణ పురవీధుల గుండా అయ్యప్ప స్వామి దేవాలయం వరకు కలశ ఊరేగింపు శోభయాత్ర శోభాయమానంగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఊరేగించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య 41వ మహాపూజ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి మహా పూజ సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను అయ్యప్ప స్వామికి ధనాభిషేకం చేసిన కానుకలను మహా పూజ వద్ద వేలంపాట నిర్వహించారు ఈ వేలంపాటలో ధనాభిషేకం చేసిన కానుకలను ఉప్పర్ పల్లి రాజశేఖర రెడ్డి స్వామి రూ.5లక్షల 18 వేల రూపాయలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఉప్పర్‌పల్లి రాజశేఖర రెడ్డి స్వామి దంపతులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అశోక్ గౌడ్ గురు స్వామి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రకాంత్ గౌడ్ శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశిరెడ్డి, కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, లక్ష్మారెడ్డి, కావాలి శ్రీహరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ గౌడ్, గడ్డంపల్లి హనుమంతు, బాల్చేడు మల్లికార్జున్, మధుసూదన్ రెడ్డి, నిజం పాషా తనయుడు జబ్బార్ పాషా, కావలి ఆంజనేయులు, బోయ రవి, గోవర్ధన్, గురు స్వాములు తాళంపల్లి అనిల్ కుమార్, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, అనిల్ గౌడ్, నీలాగౌడ్, క్షీరానంద్ గురుస్వామితోపాటు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గొప్ప కలలు కనీ వాటిని సహకారం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్స నంద్ లాల్ పవార్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు గొప్ప కలలు కనీ వాటిని సాకారం చేసుకునే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా సోమవారం కలెక్టర్ వనపర్తి పట్టణంలోని చిల్డ్రన్స్ హెూమ్, గిరిజన సంక్షేమ పాఠశాలలో కొత్త సంవత్సరం వేడుకలను విద్యార్థులతో జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి కేక్‌కట్‌చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ జీవితంలో గొప్ప కలలు కనాలని, వాటిని సాకారం చేసుకొని తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాలని ప్రోత్సహించారు. విద్యార్థులు తమ తల్లితండ్రుల కలలను సాకారం చేయాలని అందుకు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల తలుపులు విరగొట్టి ఆట వస్తువులను ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

### - పోలీసులకు ఫిర్యాదు చేసిన మండల విద్యాధికారి నరసింహులు, ప్రధానోపాధ్యాయులు కర్రెప్ప







**అయిజ మేజర్‌న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా అయిజ మండలం మేడికొండ గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో గుర్తుతెలి యని వ్యక్తులు 30వ తారీకు శనివారం సాయంత్రం పాఠశాలల్లోకి చొరబడి తరగతి గదుల్లో బోర్డులపై పిచ్చి రాతలు రాస్తూ తరగతి గదులు తలుపులు విరగ్గొట్టారు, బాత్రూం తలుపులు విరగొట్టి బాత్రూంలోని నీటి తొట్టిలను పగలగొట్టారు ఆట వస్తువుల ను ఎత్తుకెళ్లి తదితర వస్తువులను చిందరవం దరిగా వేసి వెళ్లారని సోమవారం పాఠశాల తెరిచిన ప్రధానోపాధ్యాయులు గమనించి ఐజ సబ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ పాఠశాల మన ఊరు మన బడి ప్రభుత్వ కార్యక్రమాలు ంలో సెలెక్ట్ కాబడింది ఈ కార్యక్రమం కింద డిజిటల్ బోర్డులు గ్రీన్ బోర్డులు వంటి సామాగ్రి 10 లక్షల వరకు ఉంటుంది భవిష్యత్తులో వీటిని కూడా దొంగలించే అవకాశం ఉంది కావున పోలీస్ వారు పాఠశాలలోకి అక్రమంగా జోరుపడిన గుర్తిలను వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయిజ ఎస్సై నరేష్ విలేకరులతో మాట్లాడుతూ వీళ్లేనంత త్వరగా గుర్తించి పట్టుకొని చట్టపరమైన శిక్ష పడేలాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.